యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ఉట్నూర్ రూరల్, జూలై 30: యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని మేడ్చల్ సీనియర్ సివిల్ జడ్జి జాదవ్ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన స్వగ్రామం హస్నాపూర్‌కు వచ్చిన సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో మెగా ఎంటర్‌ప్రైజెస్ వారు హస్నాపూర్ చెందిన శ్రీ స్వామి వివేకానంద యూత్ సభ్యుడు రాథోడ్ మహేందర్ స్వర్ణ నంది వార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి గ్రామస్తులతో కలిసి మహేందర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో చవాన్ గణేశ్ పటేల్, గోప్లే న్యానసు, మానే న్యానసు, జాదవ్ శంకర్, వాగ్మారే సుభాష్, వసంత్, గున్ను, హరి, రాంకిషన్, రాజు, అజయ్, యువరాజ్, విశ్వనాథ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

మంచిర్యాల, జూలై 30, (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మల్ జిల్లాలోని భైంసా మున్సిపల్ కమిషనర్‌గా బీ రాజేశ్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం ఇతను జీహెచ్ఎంసీలో డిప్యూటీ కమిషనర్ హోదాలో పని చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా కే శ్రీనివాస్‌రావును నియమించారు. ఇతను మెప్మాలో మిషన్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

నర్సింగ్ ఆఫీసర్ బదిలీ

నిర్మల్ చైన్‌గేట్, జూలై,30: నిర్మల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలతకు భైంసా దవాఖానకు మంగళవారం బదిలీ అయ్యారు. దవాఖానలో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌మోడీ సరోజ, నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్లు ఉన్నారు.

నిర్మల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

నిర్మల్ చైన్‌గేట్, జూలై 30: నిర్మల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జీవీడీఎస్ ప్రసాద్ సూర్యాపేట వైద్య కళాశాలకు బదిలీ అయ్యారు. మంగళవారం వైద్య కళాశాలలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ సునీల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సిబ్బంది ఉన్నారు.

చైతన్యకాలనీలో కల్వర్టు నిర్మాణం

బోథ్, జూలై 30: మండల కేంద్రంలోని చైతన్య కాలనీలో కొన్నేళ్లుగా కల్వర్టు నిర్మించకపోవడంతో మురుగు నీరంతా రోడ్డుపై వచ్చేది. ఇటీవల చైతన్య యూత్ సభ్యులు కల్వర్టు నిర్మించాలని పంచాయతీ కార్యదర్శి అంజయ్యకు విన్నవించారు. వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి కాలనీలో కల్వర్టు నిర్మించారు. దీంతో ఇబ్బందులు తప్పాయని కాలనీవాసులు కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

లోకేశ్వరం, జూలై 30: లోకేశ్వరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అధికారులు 14వ విడుత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీవో విజయలక్ష్మి హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామ పరిధిలోని 01 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసిన కూలీల పేర్లను హాజరుపట్టికలో ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో సరిగ్గా నమోదు చేయకపోవడంతో కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అడిషనల్ డీఆర్డీవో విజయలక్ష్మి అధికారులకు సూచించారు. కూలీలకు రావాల్సిన డబ్బులు అందించే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోలోమన్ రాజ్, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, ఏవీ లక్ష్మయ్య, ఆడిటర్ ఆఫీసర్ అశోక్, నవీన్, ఏపీవో జగన్, తదితరులు ఉన్నారు.

వివేకానంద ఆవాసం తనిఖీ

భైంసా, జూలై 30: భైంసాలోని వివేకానంద ఆవాసాన్ని మంగళవారం భైంసా మండలం లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం వంటగది, తదితర వంటి వాటిని పరిశీలించారు. ఆయన వెంట న్యాయవాదులు ఉన్నారు.